


మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 07- 06 - 2025

4 పేజీలు




# జూన్ 19న అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ కు శంకుస్థాపన

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- అఖండ గోదావరి ప్రాజెక్టుతో గోదావరి పరిసర ప్రాంతాల్లో కొత్త సొబగులు:మంత్రి కందుల దుర్గేష్
- సరికొత్తగా దర్శనమివ్వనున్న హేవలాక్ వంతెన, కడియం నర్సరీలు, నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయం
- రాష్ట్రాన్ని పర్యాటక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్



**అమరావతి / రాజమహేంద్రవరం జూన్ 6 మనం బ్యూరో** : కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన ప్రతిష్టాత్మక అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టుకు జూన్ 19న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరిలు శంకుస్థాపన చేయనున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సాస్కి -2024-25 (స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్) స్కీమ్ ద్వారా మంజూరైన రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు జరగనున్నాయని మంత్రి చెప్పారు. పవిత్ర గోదావరి పుష్కరాలలోపే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. తద్వారా గోదావరి పరిసర ప్రాంతాలు సరికొత్త సొబగులు సంతరించుకోనున్నాయని, చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని తెలిపేలా సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనతో పాటు మంచి అనుభూతిని అందిస్తామని మంత్రి దుర్గేష్ వివరించారు. 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక హేవలాక్ బ్రిడ్జిని ఆధునీకీకరిస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. హేవలాక్ వంతెన ప్రాంతంలో జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నామని వివరించారు. హేవలాక్ వంతెన పక్కనే ఉన్న పుష్కర్ ఘాట్ ను మరింతగా అభివృద్ధి చేసి అధ్యాత్మిక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని మంత్రి పేర్కొన్నారు. హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ రెండింటిని అనుసంధానించి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. పుష్కరాల రేవులో ఏడాది పొడవునా పవిత్ర స్నానాలు ఆచరించేలా, అధ్యాత్మికత స్పురించేలా, మరింత అధ్యాత్మికత ఉట్టిపడేలా చుట్టూ ఉన్న ఆలయాలను ఆర్కిటెక్చరల్, డిజైన్ లతో సౌందర్యవంతంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు.

భారతదేశపు అతి పెద్ద నర్సరీలో ఒకటైన కడియం నర్సరీకి పర్యాటక శోభ తెచ్చి సమీపంలోని గోదావరి కాలువ తదితర చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు పూర్వ వైభవం తేవాలని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు. గోదావరి చుట్టు ప్రక్కల పర్యాటకులు ఆహ్లాదంగా సేదతీరేలా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఆస్వాదించేలా, కాలువలో పడవపై షికారు చేసే విధంగా తీర్చిదిద్దనున్నామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖ ద్వారం, ఎత్తైన రాజగోపురంతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తమ్మ దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దనున్నామన్నారు. అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నామని వివరించారు.



ఫైల్ ఫోటో

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 6 మనం న్యూస్** : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరిగి వస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ ప్రమాదంలో గాయపడిన బాధ్యతనుకి వైద్యం అందించి తన మానవత్వం చాటుకున్నారు. కృష్ణాజిల్లా మోపిదేవి... మచిలీపట్నం (బందర్) బైపాస్ రోడ్డు నందు ఆటో, డీసీఎం ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ గాయపడి రోడ్డుపై పడి ఉండగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమై జగ్గయ్యపేట వస్తూ ఉండగా మార్గమధ్యలో యాక్సిడెంట్ జరిగి ఉండగా ఘటన స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్ ను దగ్గరుండి కారులో ఎక్కించి కొంత దూరం తీసుకురాగా మధ్యలో అంబులెన్స్ ఎదురవగా క్షతగాత్రుడి ని అంబులెన్స్ లోకి ఎక్కించి బందర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఈ సందర్భంగా క్షతగాత్రుడి కుటుంబ సభ్యులు ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కుంతీ లక్ష్మీ నరసింహస్వామి కి బస్తర్ టేకు నూతన పల్లకి బహుకరణ



**పాలకొల్లు, జూన్ 6,మనం ప్రతి నిధి :** యలమంచిలి మండలం కొంతేరు గ్రామం లో నిమ్మకాయల రామారావు జ్ఞాపకార్థం నిమ్మకాయల వెంకట దుర్గా ప్రసాద్ కుమార్డు రామస్వామి నిమ్మకాయల నాగ మల్లేశ్వరరావు కుమార్డు నాగార్జున్ లు బస్తర్ టేకు సుమారు రూ. 60,000/- లు తో తయారు చేయించిన పల్లకిని శ్రీ కుంతీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం సందర్భంగా దేవస్థానం కి నిమ్మకాయల వెంకట దుర్గా ప్రసాద్ అందజేశారు.

# వాడపల్లిలో ఆర్డీఓ శ్రీకర్ పర్యటన

## వెంకన్న ఆలయ పరిధిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ.



**ఆత్రేయపురం జూన్ 06 మనం న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో జరిగే అభివృద్ధి పనులను, తాత్కాలిక అన్నదాన షెడ్డును, శ్రీ స్వామి వారి మాడవీధులలో ఉన్న స్వాతంత్ర సమరయోధుల స్థూపమును పర్యవేక్షించి ఆర్డీఓ పి. శ్రీకర్, ఎంపీడీఓ బి కె ఎస్ ఎస్ వెంకట రామన్, ఏంఆర్ఓ టి ఆర్ రాజేశ్వరరావు, ఆలయ కార్య నిర్వహణధికారి నల్లం సూర్య చక్రధర రావు, సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు

మనం

శనివారం 07 - 06 - 2025

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై కఠిన చర్యలు తప్పవు

- అధికార యంత్రాంగానికి కమిషనర్ కేతన్ గార్గ్ దిశానిర్దేశం
- హోల్ సేల్ దుకాణాలపై ఆకస్మిక దాడులు
- 2 టన్నుల ప్లాస్టిక్ పట్టివేత







**రాజమహేంద్రవరం, జూన్ 06, మనం న్యూస్** : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్ లో పబ్లిక్ హెల్త్ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్లు తమ వార్డు పరిధిలో విస్తృతంగా పర్యటించి.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని కఠినంగా అమలు పరుస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి మున్సిపల్ మరియు పోలీసు అధికారులతో కూడిన 5 షీ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్) బృందాలను ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ బృందాలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలిసి పలు హోల్ సేల్ దుకాణాలపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. పిడింగొయ్య ప్రాంతంలోని శ్రీ వెంకటేశ్వర హోల్ సేల్ మార్కెట్ లో దాడులు నిర్వహించగా.. సుమారు 2 టన్నుల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ బృందాలు ఇప్పటివరకు 3,689 సందర్భాలలో దాడులు నిర్వహించి.. దాదాపు 7.50 టన్నుల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. రూ. 12 లక్షల జరిమానాలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని తెలియజేశారు.

**ప్లాస్టిక్ నిషేధంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు**

మానవాళికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ ను వినియోగించడం ద్వారా జరిగే అనర్థాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ.. వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అటు పర్యావరణానికి ఇటు ప్రజల ఆరోగ్యానికి కూడా ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా కాన్సర్ బారిన పడే అవకాశం ఉందని.. కనుక ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువల్లో పడవేయడం వల్ల మురుగునీరు పారుదలకు అడ్డుపడి.. వర్షాల సమయంలో డ్రైనేజీలు పొంగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. కనుక వ్యాపార వర్గాలు, వినియోగదారులు తమతో సహకరించి.. నగర పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంహెచ్ఓ ఎ.వినూత్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతా మురుగు నీటిమయం కంపు అధ్వానం





**మైలవరం జూన్ 06 మనం న్యూస్:** స్థానిక పాత మసీదు వీది నందు గల 6వ వార్డు లో నివసిస్తున్న జనావాసాల మధ్య పంచాయితీ సిమెంట్ రహదారి పై మురుగునీరు గత రెండు నెలల నిలువ ఉండి చాలా ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ కార్యదర్శి, శానిటరీ ఇన్ స్పెక్టర్ స్పందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని గత ఏప్రిల్ నెల 20వ తేదీ న హామీ ఇచ్చి అప్పటి నుండి రోజుకు ఒకసారి లేదంటే రోజు విడిచి రోజు మోటారు తో మురుగునీటిని తోడిస్తున్నారు. కానీ మళ్ళీ ఒక గంటలోనే అన్ని ఇళ్లల్లో వాడుకొనే నీరు చేరి మురుగు నీరు మళ్ళీ యధావిధిగా ఎప్పటిలాగే సిమెంట్ రోడ్ పై నిలువఉండి మురుగు కంపు కొడుతుంది. పాత మసీదు ఎగువ ఉన్న చాల బజార్ల మురుగు నీరు దిగువకు పోకుండా ఉండుటకు సరైన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన దోమలు, విష పురుగులు ఇబ్బడి ముబ్బడి గా పెరిగి ఈ ఏరియా కుటుంబాలలో చాలామందికి టైఫాయిడ్, మలేరియ, డెంగ్యూ మరియు అనే రకాల విష జ్వరాలు వచ్చి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణా నీటి సరఫరా కుళాయిలు కూడా అందులోనే ఉండటం వలన త్రాగునీరు కలుషితం అవుతుంది. డయేరియా వచ్చే ప్రమాదం కలదు. మురుగు కంపు తో శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వర్షం కురిస్తే సంగతి చెప్పనవసరం లేదు ఇళ్ల ఆవరణాలలోనే మురుగు నీరు చేరి చాలా ఇళ్లవాళ్లు ఇబ్బంది పడుతున్నారు. పందులు కూడా ఇష్టారాజ్యంగా తిరుగుతూ ఉండటం వలన అనారోగ్యకర వాతావరణం నెలకొంది. మురుగునీటిలో రావడం పోవడం చేయడం వలన చర్మరోగాలు, అలెర్జీలు వస్తున్నాయి. ద్విచక్ర వాహనాలతో రాకపోకలు సాగించే క్రమంలో ఈ మురుగునీరు బండ్లలోకి చేరి మొరాయిస్తున్నాయి. చాలారోజుల నుండి మురుగునీరు నిలువ ఉండటం తో పాచి పట్టి బండ్లు జారిపడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్ పై రాకపోకలు సాగించాలంటేనే భయపడిపోయి చుట్టూ తిరిగి వెళుతున్నారు. ప్రమాదలు, విషజ్వరాలతో వేలాది రూపాయలు వెచ్చించి రావడంతో ఆర్థిక ఇబ్బందులు పడటం జరుగుతుంది. మైలవరం లోని 30శాతం పైగా మురుగునీరు పాతమసీదు మీదుగా దిగువకు వెళుతుంది. సరైన డ్రైనేజి సౌకర్యం లేకపోవడంతో రహదారిమీద నిలువ ఉంటుంది. మురుగు నీరు దిగువకు వెళ్లకుండా ఆగిపోవడంతో రోజు వారి ఇళ్లలో వాడే మురుగు నీరు ఎటు వెళ్లడం లేదు. పల్లపు ఇళ్లలోకి కూడా మురుగు నీరు చొచ్చుకు పోతుంది. వేసవిలోనే పరిస్థితి ఇలా ఉంటే వర్షాకాలం లో ఎలా ఉంటుందో పంచాయితీ వారు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకోగలరు. అతి త్వరగా శాశ్విత పరిష్కారం చేయకపోతే చాలా ప్రమాదాలు, ఇబ్బందులు ఎదురవుతాయని ఇక్కడ ప్రజలు వాపోతున్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని

# లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి

తెలుగు మహిళా నేత కౌన్సిల్ సభ్యురాలు కన్నెబోయిన రామలక్ష్మి






జగ్గయ్యపేట జూన్ 6 మనం న్యూస్ : విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని పదో వార్డ్ కౌన్సిల్ సభ్యురాలు తెలుగు మహిళా నేత కన్నెబోయిన రామలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయం జగ్గయ్యపేట నందు వేసవి విజ్ఞాన తరగతులు ముగింపు సందర్భంగాచివరి రోజు శుక్రవారం విజ్ఞాన తరగతుల్లో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయటంకు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట పట్టణం పదో 10 వార్డ్ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదేశాల మేరకు హాజరయ్యారు. కవి, ఉపాధ్యాయు లు దోసపాటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టి ప్రసాద్ బాబు, వినోద్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్థాయికి రావాలనే మంచి లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలన్నారు. సెల్ ఫోన్ కి దూరంగా ఉండాలని కోరారు. ఎం.ఏ, బీ. ఇడీ చదివి ఉపాధ్యాయురాలుగా పనిచేశానని, రాజకీయాల్లోకి వచ్చినా తనకు తాను చదివిన చదువు, చేసిన ఉపాధ్యాయ వృత్తి వల్ల మంచి గుర్తింపు తెచ్చుకున్నానని చెప్పారు. చదువు ,మనం చేసే వృత్తి వల్లనే సమాజంలో గౌరవం గుర్తింపు లభిస్తాయని, ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యం ఏర్పాటు చేసుకొని మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం చెప్పినట్లు భవిష్యత్తు పై కలలు కని వాటిని సాకారం చేసుకోవాలని రామలక్ష్మి కోరారు. అనంతరం శిక్షణా సమయంలో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని ఇన్ని రోజులు చక్కగా నిర్వహించిన గ్రంథాలయ అధికారిని ఆలేటి ప్రభ ను, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఆలేటి ప్రభ, సిబ్బంది జె శ్యామల, రమేష్ , రాము సత్యవతి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయండి





సి ఆర్. ప్రెస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపి విజ్ఞప్తి చేసిన ఏ.పీ.ఎం.పీ.ఏ.

**మైలవరం జూన్ 6 మనం న్యూస్:** ఏపీ సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ విజయవాడ నగరంలోని సిద్ధార్థ అకాడమీ సమీపంలో ఉన్న సీఆర్ ప్రెస్ అకాడమీ లో సీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏ.పీ.ఎం.పీ.ఏ. నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల స్పందిస్తూ వారి సంక్షేమానికి నూతన సి.అర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కృషి చేయాలని కోరారు. గత కొంతకాలంగా జర్నలిస్టు సంక్షేమ పథకాలు ఆగిపోయి ఉన్నాయని వాటి పునరుద్ధరణకు తక్షణం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ మీడియా ప్రతినిధులు అందరికీ అక్రిడిటేషన్ సకాలంలో అందే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యేమినేని వెంకట రమణ, రాష్ట్ర కార్యదర్శి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య, విజయవాడ సిటీ అధ్యక్షుడు తుళ్లూరి అనిల్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు, నగర నాయకులు రాజా, "అంతదాత్మ" శ్రీనివాసరావు, ప్రశాంత్, ఎన్.ఎస్.ఆర్.,డి కోటేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొని ఎస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## రద్దీ ప్రాంతాలలో నూతన పార్కింగ్ ప్రదేశాల అభివృద్ధి

– కమిషనర్ కేతన్ గార్గ్



**రాజమహేంద్రవరం, జూన్ 06, మనం న్యూస్** : నగరంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా.. నూతన పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి పరచుకుంటున్నట్లు కమిషనర్ కేతన్ గార్గ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం 84 స్థలాలను (సుమారు 75 వేల చ.అ.విస్తీర్ణం) గుర్తించినట్లు వెల్లడించారు. వీటిల్లో కొన్ని ప్రభుత్వ స్థలాలు కాగా మిగతావి ప్రైవేట్ స్థలాలలో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలు, జంక్షన్ల వద్ద వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యను చాలా వరకు తగ్గించే అవకాశం ఏర్పడుతుందన్నారు. రెవెన్యూ షేరింగ్ మోడల్ లో ఈ పార్కింగ్ ప్రదేశాలను అభివృద్ధి పరచేందుకు.. డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఎంహెచ్ఓ, సిటీ ప్లానర్, ప్లానింగ్ ఆఫీసర్(రుడా), ట్రాఫిక్ పోలీస్ విభాగానికి సంబంధించి ఓ ఉన్నతాధికారి సభ్యులుగా ఉంటారన్నారు. ఇప్పటికే గ్రౌండ్ వర్క్ పూర్తికాగా.. త్వరలో టెండర్లను ఆహ్వానిస్తామని తెలియజేశారు..

## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే సత్యానందరావు

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ద్వారా 80 వినతులు అందినట్లు వెల్లడి.




**రావులపాలెం జూన్ 06 మనం న్యూస్.** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు కొనియాడుతున్నారని, సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అర్జీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కూటమి ప్రభుత్వానికి మన్ననలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ రోజు క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 80 వినతులు అందజేసినట్లు తెలిపారు. వీటి పరిష్కారం కోసం ఆయా శాఖల అధికారులకు సదరు అర్జీలను అందజేయడంతో పాటుగా ఆన్లైన్ లో కూడా నమోదు చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు వెల్లడించారు.

## గొల్లప్రోలు తాసిల్దార్ కి చిన్న జగ్గంపేటసగర సంఘం సభ్యుల వినతి



**గొల్లప్రోలు జూన్ 5 మనం న్యూస్** : మండల కేంద్రమైన గొల్లప్రోలు తాసిల్దార్ కార్యాలయం లో శుక్రవారం చిన్న జగ్గంపేట సగర సంగం సభ్యులు 9 ఎకరాల చెరువు లో ఎకరం సుమారు భూమి ఆక్రమణకు గురైందంటూ అలాగే పూర్వం నుండి సగర సంగం సభ్యులు కైలాస భూమిగా ఉపయోగించుకునే స్మశానం సైతం అక్రమార్కులు ఎటువంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా స్మశాన భూమిని ఆక్రమించారని మొగిలి అప్పారావు తంగేళ్ల సత్యనారాయణగాది హనుమ%శీ%తరావు గుర్రం నాగేశ్వరరావు గుర్రాల కనకయ్య తదితరులు గొల్లప్రోలు తాసిల్దార్ కలిసి వినతి పత్రం అందించారు అలాగే స్మశాన భూమిని ఆక్రమించినటువంటి అక్రమార్కులపై చర్యలు చేపట్టి స్మశాన భూమిని గ్రామస్తులకు అప్పగించాలని గొల్లప్రోలు తాసిల్దార్ కేవీ వి సత్యనారాయణ సగర సంఘం సభ్యులు కోరారు దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారి కె వి వి సత్యనారాయణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వోలను ఆదేశించినట్లుగా సగర సంగం సభ్యులు తెలియపరిచారు.

## చేబ్రోలులో అక్రమకట్టడాలు పట్టించుకోని రెవెన్యూ పంచాయి తీ అధికారులు



**గొల్లప్రోలు జూన్ 5 మనం న్యూస్** : గొల్లప్రోలు మండలం చేబ్రోలు హైవే ని ఆనుకుని ఉన్న పంట పొలంలో ఇటీవల జనసేన పార్టీ నాయకుల అండదండలతో కాకినాడకు చెందిన దేశలంక మూలయ్య ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోట్లాది రూపాయల విలువ చేసే ఎర్ర కంకర నిల్వలతో పంటపొలాన్ని ఎర్రనిగ్రావిల్ దిబ్బగా మార్చేశా దని పలువురు చేబ్రోలు కి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు దీనిపై పంచాయతీరెవెన్యూఅధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లిన రెవెన్యూపంచాయతీఅధికారులు ప్రభుత్వంఖజానాకుఅక్రమార్కు లు. గండి కొడుతున్న అధికారులు అటువైపుకన్ను ఎత్తి చూడక పోవడంపై.పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇదిలా ఉంటే అక్రమార్కుడైన దేశలంక మూలయ్య ఇదిగో చూడండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమకట్టడాలకుశ్రీకారం చుట్టా డు చేబ్రోలు జాతీయ రహదారి పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ నివాస ప్రాంతంలో ఇంత తతంగం జరుగుతున్న రెవెన్యూ పంచాయితీ అధికారులకు చీమకుట్టినట్టుకూడావ్యవహరి స్తాంలేదని ప్రజల వద్ద నుండి పలు విమర్శలు వినిపిస్తున్నాయిఈ అక్రమ కట్టడాలపైసామాజిక మాధ్యమాలలోఅక్కడ జరుగుతు న్న.సంఘటనలువైరల్ అవుతుం టే పంచాయతీరెవెన్యూ అధికా రులు.నిద్ర అవస్థలో జోగుతురన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇకనైనా దీనిపై జిల్లా ఉన్నత అధికారులు చేబ్రోలు పంట పొలంలో అక్రమ కట్టడాలను నిరోధించే దిశగా చర్యలు చేపట్టి అక్రమ మార్గంలో కోట్ల రూపాయల విలువచేసే ఎర్ర కంకర నుపంటపొలంలో వేసి మెరక చేసినందుకు జిల్లా మైనింగ్ అధికారులుప్రభుత్వ ఆదాయాన్ని పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలని చేబ్రోలు ప్రజలు అధికారులనుడిమాండ్ చేస్తున్నా రు.లేనిపక్షంలో అధికారు లు. కాకినాడకు చెందిన ప్రజా ప్రతినిధి బండారం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ వద్ద తేల్చుకుంటామని పత్రిక ముఖంగాహెచ్చరిస్తున్నారు...

## కొల్లేరులో పర్యటించనున్న సీఈసీ కమిటీ

**కైకలూరు,జూన్ 06, మనం న్యూస్ :** కొల్లేరులో పర్యటించనున్న సి ఈ సి కమిటీ దృష్టికి తీసుకు వెళ్ళవలసిన సమస్యలపై ఈనెల తొమ్మిదవ తేదీన సోమవారం నాడు కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్ లో సిఇసి కమిటీకి అందించవలసిన విషయములను చర్చిం చేందుకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేపల రైతులు సంఘం అధ్యక్షులు తాడినాడ బాబు ఒక ప్రకటనలో తెలిపారు, కొల్లేరు ప్రజల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహిస్తారు. కమిటీ దృష్టికి కొల్లేరు గ్రామాలకు సంబంధించిన సమస్యలను ఇతర అంశాలను వ్రాతపూర్వకంగా ఆయా గ్రామాల ప్రజలు తీసుకురావాలి గ్రామాల జనాభా ,విస్తీర్ణము ,కొల్లేరుకు సంబంధించిన అంశాలతో హాజరు రావాలని విజ్ఞప్తి చేశారు.. ఈ సమావేశానికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. కొల్లేరు గ్రామాల పెద్దలు ,ప్రజాప్రతినిధులు, రైతులు ఈ సమాచారంతో హాజరు కావాలి కోరారు.

## పేద రోగులకు వాకర్స్ క్లబ్, పాలకొల్లు మందుల సాయం




**పాలకొల్లు, జూన్ 6,మనం ప్రతి నిధి** : పాలకొల్లు మండలం పెదమామిడిపల్లి గ్రామానికి చెందిన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు పేద రోగులకు 23 వేల రూపాయల విలువైన మందులను వాకర్స్ క్లబ్, పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ సభ్యులతో కలసి వారి వద్దకు వెళ్ళి అందించారు. కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల రహదారి ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న నడిపూడి సుబ్రహ్మణ్యం, నరాల సంబంధిత చికిత్స పొందుతున్న కుక్కల వేపాలస్వామికి, వృద్ధాప్యం వల్ల సమస్యలు ఎదుర్కొంటున్న కడలి నరసింహారావుకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వాకర్స్ క్లబ్ పాలకొల్లు వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## రహదారుల అభివృద్ధికి మంత్రి రామానాయుడు అధిక ప్రాధాన్యత...

### టిడిపి పాలకొల్లు మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్



**పాలకొల్లు, జూన్ 6,మనం ప్రతినిధి :** పాలకొల్లు నియోజకవర్గంలో రైతాంగానికి అవసరమైన రహదారుల అభివృద్ధికి మంత్రి రామానాయుడు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని టిడిపి పాలకొల్లు మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్ తెలిపారు. పాలకొల్లు మండలంలో రూ. 35 లక్షలతో గోరింటాడ ఛానల్ వెంబడి గోరింటాడ నుంచి మైజర్ గుంట వరకు రెండు కిలోమీటర్ల పొడవునా నిర్మించిన రోడ్డును కూటమి నాయకులు పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పి రాంబద్ర రాజు, నాయకులు పాముల రజిని, మండేల త్రిమూర్తులు, సేలం సత్యనారాయణ, పంపన రాంబాబు, నాని, ఆదినారాయణ, నిల్ల వీరభద్ర కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గోవుల చోరీని నిరసిస్తూ ర్యాలీ



**పాలకొల్లు, జూన్ 6,మనం ప్రతినిధి :** పాలకొల్లు పట్టణంలో ఇటీవల కాలంలో అర్ధరాత్రి సమయంలో జరుగుతున్న గోవుల చోరీని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కాలంలో అర్ధరాత్రి సమయంలో ఆవులను మినీ వ్యాన్ పై ఎక్కించుకుని గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువెళ్లకపోవడం సీసీ కెమెరాల ఫుటేజ్ లో కనిపించిన విషయం తెలిసిందే. ఇలా దొంగలించుకు పోయిన ఆవులు 40 కి పైగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ గోవుల చోరీ నిరసిస్తూ నిర్వహించిన ర్యాలీలో తక్షణమే దొంగలను పట్టుకోవాలని డిమాండ్ చేశారు.నిరసన ర్యాలీలో పాల్గొన్న వారిలో రావూరి సుధా, జక్కంపూడి కుమార్, తోట రాంబాబు,కొల్లి కొండ బాబు,నాలం బాబి, గేదెల లక్ష్మణరావు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట జూన్ 6 మనం న్యూస్ :** మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రాం రాజగోపాల్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కుటుంబ సభ్యులతో మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి వెళ్లిన శాసనసభ్యులు రాజగోపాల్ కు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారి ఆలయ కార్యా నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి దర్శనం ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితుల ఆశీర్వచనం అందించారు.

## నూతన టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం






**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 6 మనం న్యూస్ :** :జంగారెడ్డిగూడెం పట్టణంలో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు. చింతలపూడి శాసన సభ్యులు సర్వతో నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ తెలియజేశారు.ఈరోజు ఉదయం 7 గంటల 40 నిమిషాలకు నూతన కార్యాలయ ప్రవేశం చేసినట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



**కొయ్యలగూడెం జూన్ 06 మనం ప్రతినిధి:** మండలంలోని కొయ్యలగూడెం-తాడేపల్లిగూడెం రోడ్డులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తాడికొండ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ అనిపెద్ది వెంకట నరసింహ శర్మ మూర్తి పర్యవేక్షణలో నలభై లక్షల రూపాయల విలువైన స్థలాన్ని విరాళంగా అందజేసిన దాత మన్నే వెంకటరత్నం చౌదరితో కలిసి భక్తులు శంకుస్థాపనోత్సవం నిర్వహించారు.

## ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన గంగిరెడ్ల మేఘలాదేవి



**కొయ్యలగూడెం జూన్ 06 మనం ప్రతినిధి:** మండలంలోని ముస్లింలు అందరూ బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి పేర్కొన్నారు.కొయ్యలగూడెంలో ఆమె నివాసం వద్ద 30 మంది ముస్లిం పేద మహిళలకు బక్రీద్ పండుగ సందర్భంగా పంచదార, సేమియా,గోధుమ పిండిని ఆమె అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురాన్ ప్రకారం భూమి పైకి అల్లా హే పంపిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరని,అల్లా ఆరాధన కోసం కాబా అనే ప్రార్థన మందిరాన్ని నిర్మించిన దైవ ప్రవక్తగా ఇబ్రహీం పేరు పొందారని అన్నారు.బక్రీద్ పండుగను ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులంతా జరుపుకోవాలని.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు,మహిళలు పాల్గొన్నారు.

## అలపాటి సురేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు యువత



**మైలవరం జూన్ 06 మనం న్యూస్:** సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆలపాటి సురేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్, చారుగాండ్ల ప్రసాద్, చిట్టూరి రంగా, మేడసాని కిషోర్ పాల్గొని, శ్రీ ఆలపాటి సురేష్ కుమార్ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్ బి ఆర్ సి ఈ కళాశాలలో ప్రారంభమైన డీఎస్సీ ఎగ్జామినేషన్

### కళాశాలలో పరీక్ష రాయనున్న 350 మంది విద్యార్థులు





**మైలవరం జూన్ 06 మనం న్యూస్:** విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన కళాశాల యాజమాన్యం, మొదటి సెషన్ ఉదయం 9:30 నిమిషాల నుండి 12 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2:30 నిమిషము నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.

# ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో 2 హోటళ్ల ఏర్పాటు జరుగుతోంది

- జిఎంఆర్ గ్రూప్ నేతృత్వంలోని డయల్‌తో భాగస్వామ్యంతో భారతదేశ రాజధాని నగరంలో రె ండు హెూటళ్లపై సంతకం చేయడాన్ని ఈ ఒప్పందం సూచిస్తుంది
- వ్యూహాత్మక విస్తరణ హిల్టన్ యొక్క ఐకానిక్ లగ్జరీ మరియు పూర్తి-సేవల బ్రాండ్‌లను భారతదేశపు మొట్టమొదటి ప్రపంచ వ్యాపార జిల్లాకు తీసుకువస్తుంది.



**అమరావతి జూన్ 6 మనం న్యూస్ :** ప్రఖ్యాత హిల్టన్ హెూటల్స్ ఢిల్లీలోని ఏరో సిటీలో రెండు హెూటల్స్ ఏర్పాటుకు సిద్ధమైంది. కోసం జిఎంఆర్ గ్రూప్ నేతృత్వంలోని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు వెల్లడించింది. ప్రపంచ స్థాయి హెూటల్ రిసార్ట్స్ సేవలను ఢిల్లీలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించింది. పరిణామాలతో ఢిల్లీ నడిబొడ్డులో హిల్టన్స్ లగ్జరీ తన పూర్తిస్థాయి హెూటల్స్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు పేర్కొంది. దేశంలో వేగంగా విస్తరిస్తున్న లగ్జరీ మార్కెట్లో దీర్ఘకాలిక వ్యూహంతో ఎంట్రీ ఇచ్చినట్టు కంపెనీ వెల్లడించింది. ఇందులో 150 రూములు, సూట్లు, అద్భుతమైన డైనింగ్, ఈవెంట్స్ కోసం అతిపెద్ద స్థలం, స్పా వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఢిల్లీలో కొత్త హెూటల్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకోవటంపై సీఈవో క్రిస్ నసట్టే సంతోషం వ్యక్తం చేశారు. భారత మార్కెట్ పై ఒక ఉన్న దీర్ఘకాలిక వ్యూహాన్ని ఇది చూపుతొందని అయన అన్నారు. ప్రస్తుత ప్రాజెక్టులతో దక్షిణాసియాలో తమ వ్యాపారాన్ని మరింతగా విస్తరిస్తున్నట్టు చెప్పారు. ప్రపంచస్థాయి పర్యాటకులకు ప్రస్తుతం ఢిల్లీ ఏరో సిటీ లో ఏర్పాటు చేస్తున్న హెూటల్ ల ద్వారా అత్యుత్తమ సేవలను అందించాలని కంపెనీ నిర్ణయించింది. ఈ ప్రయాణం భారత హాస్పిటాలిటీ రంగంలో సరికొత్త చరిత్ర లిఖిస్తుందని సీఈఓ అన్నారు. హిల్టన్ సంస్థ జిఎంఆర్ ఏరోసిటీ లో హెూటల్స్ ఏర్పాటుకు ముందుకు రావడం పై జిఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కుమార్ గ్రంధి సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి సంస్థ తమతో కలిసి పని చేసేందుకు ముందుకు రావడం ఢిల్లీ పర్యాటకం తో పాటు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ ఒప్పందం అర్బన్ హాస్పిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో బెంచ్ మార్క్ అవుతుందని అభిప్రాయపడ్డారు. హిల్టన్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్ బ్రాండ్ జిఎంఆర్ ఏరోసిటీ లోకి అడుగుపెట్టడం భారతదేశంలో తమ వ్యాపార వృద్ధికి కొత్త మైలురాయిగా నిలుస్తుందని హిల్టన్ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ అలెన్ అభిప్రాయపడ్డారు. దీంతో రానున్న దశాబ్దంలో భారతదేశంలో ఉన్న తమ పోర్ట్ఫోలియో పది రెట్లు పెరుగుతుందని అన్నారు. ఇది పెరుగుతున్న టూరిజం ప్రయాణికుల అవసరాలను రాబోయే కాలంలో తీర్చేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుతం హిల్టన్ నిర్ణయం భారత నగరాన్ని ప్రపంచానికి అనుసంధానించటానికి సహాయ పడుతుందని జిఎంఆర్ గ్రూప్ ఏర్పోర్ట్ ల్యాండ్ డెవలప్మెంట్ సీఈవో అమన్ కపూర్ అభిప్రాయపడ్డారు. దీంతో ట్రావెల్ అండ్ బిజినెస్ హబ్ గా ఉన్న ఢిల్లీ నగరంలో ప్రపంచ స్థాయి హెూటల్ సర్వీసెస్ అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం వాడోర్ఫ్ అస్టోరియా న్యూయార్క్, షాంగై, దుబాయ్ ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్ సరసన జిఎంఆర్ ఏరోసిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రాజెక్ట్ చేరనుంది. దీంతో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 150 లగ్జరీ హెూటల్స్ ఏర్పాటుకు హిల్టన్ చేస్తున్న ప్రయత్నాలు మరింత ముందుకు సాగనున్నాయి. ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న హెూటల్లతో రానున్న కాలంలో కంపెనీ అనుకున్న మైలురాయిని చేరుకోవటానికి దగ్గర కానుంది. అలాగే కంపెనీ జైపూర్, కౌలాలంపూర్, సిడ్ని, షాంగై, టోక్యో, గ్జిన్, హనోయ్ నగరాలకు కూడా తన హెూటల్ వ్యాపారాన్ని విస్తరించాలని ప్రణాళిక రచించుకుంది. అలాగే కంపెనీ భారత మార్కెట్లో ప్రత్యేక ప్రైస్ పాయింట్స్ ద్వారా హెూటల్ ఆక్యూపెన్సీ పెంచుకోవాలని నిర్ణయించింది. హిల్టన్ గ్రూప్ తన 24 బ్రాండ్ల కోసం గెస్ట్ లాయల్టీ ప్రోగ్రాం తీసుకొచ్చింది. దీంతో ఎవరైనా టూరిస్టులు ఎంపిక చేసిన చానళ్ల ద్వారా బుక్ చేసుకుంటే వారికి అదనపు బెనిఫిట్స్ అందించాలని నిర్ణయించింది. దీంతో స్టే బుక్ చేసుకునే వ్యక్తులు రివార్డ్ పాయింట్స్ మరియు పేమెంట్స్ విషయంలో తమకు వీలున్న విధంగా ఎంపికలు చేసుకునేందుకు అవకాశం కల్పించబడింది. అలాగే మెంబర్లకు ప్రత్యేక డిస్కౌంట్లు ఫ్రీ వైఫై అందుబాటులో ఉంటాయి. వీటికోసం హిల్టన్ హానర్స్ మొబైల్ యాప్ ఉపయోగించవచ్చని కంపెనీ వెల్లడించింది.

# 'క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

- ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ
- దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం
- నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా




**గుంటూరు జూన్ 6 మనం న్యూస్:** భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ & ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ & అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగ దారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

## నూతన పల్లకిలో నృసింహుని గ్రామోత్సవం



**పాలకొల్లు, జూన్ 6,మనం ప్రతి నిధి :** యలమంచిలి మండలం కొంతేరు శ్రీకుంతీ లక్ష్మీ నరసింహస్వామికి శుక్రవారం దాతలు రూ.60 వేలు విలువైన పల్లకీ బహుకరించారు. గ్రామానికి చెందిన నిమ్మకాయల రామారావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు నిమ్మకాయల వెంకట దుర్గా ప్రసాద్, నాగ మల్లేశ్వరరావు మనుమడలు రామస్వామి, నాగార్జున కలసి బస్తర్ టేకుతో ఈ పల్లకీ తయారు చేయించారు. పల్లకీకి ఆలయ అర్చకులు పూలపల్లి వేణునాథ్ ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలకు కార్యనిర్వహణాధికారి మామిడిశెట్టి వీర వెంకట శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టంట్ మల్లుల రవికుమార్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డాల సత్యనారాయణ, మంచెం పుల్లారావు, అందే వీర రాఘవులు, వర్ధినీడి మణికంఠ, తోలేటి భీమేశ్వరరావు, మంచెం సుబ్బారావు, మంచెం సత్యనారాయణ, బేరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం, పాలనపై బురద జలడమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారు





**రావులపాలెం జూన్ 06 మనం న్యూస్.** రావులపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు అధ్యక్షతన జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే విధంగా ప్రతి విషయంలోనూ బురద చల్లడమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని, ఆ దిశగానే వారు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, కొత్తపేట నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఒకడగు ముందుకేసి ఎమ్మెల్యే పై వ్యక్తిగతంగా బురద జల్లడాన్ని ఒక అంశంగా తీసుకుని పని చేస్తున్నారన్నారు. అయన అధికారంలో ఉండగా వ్యవస్థలను భ్రష్టు పెట్టించి, అడ్డంగా దోచుకున్నట్లు, నాపై కూడా నిరాదారమైన ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు విచక్షణతో అన్ని పరిశీలిస్తున్నారని, వైసిపి నేతల బురద మాటలకు విలువ లేదని, ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్డీఏ కూటమి పార్టీలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళాల్సి ఉందని అయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నుండీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ 3వ స్టార్టప్ సమ్మిట్



**గాంధీనగర్ జూన్ 6 మనం న్యూస్:** నోయిడాలోని శామ్‌సంగ్ ఆర్ అండ్ డి ఇనిస్టిట్యూట్ తన మూడవ స్టార్టప్ సమ్మిట్‌ను విజయ వంతంగా నిర్వహిం చింది. ఈ డైనమిక్ ఈవెంట్ విఘాతకర సాంకేతికతను ప్రదర్శిం చేందుకు, ప్రభావ వంతమైన భాగస్వామ్యాలను ప్రోత్సహిం చేందుకు, భవిష్యత్తు ఆవిష్క రణలపై చర్చలకు ప్రేరణనివ్వడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఆరోగ్య సంరక్షణ, లాంగ్వేజ్ మోడల్‌లు, ఆడియో డీప్ ఫేక్ డిటెక్షన్, ఎక్స్టెండెడ్ రియాలిటీలలో అత్యాధునిక పురోగతులపై దృష్టి సారించి, తాజా ఎడిషన్ ఏఐ-ఫస్ట్ స్టార్టప్‌లు, గ్లోబల్ టెక్ లీడర్లను ఒకచోట చేర్చింది. క్రాస్-ఫంక్షనల్ సహకారం ద్వారా నైతిక ఏఐ, డిజిటల్ ట్రస్ట్, తదుపరి తరం ఆవిష్కరణల యొక్క క్లిష్టమైన అవసరాన్ని సమ్మిట్ హైలైట్ చేసింది. బలమైన సాంకేతిక భాగస్వామ్యాలు, క్రాస్-ఇండస్ట్రీ సహకారం, ప్రతిభను వేగవంతం చేయడం ద్వారా భారతదేశ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి శామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనంగా పనిచేసింది.

## డబ్ల్యూహెచ్ఓ పాలన, కార్యకలాపాల్లో గణనీయమైన సవరణల కోసం కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ కృషి

**గాంధీనగర్ జూన్ 6 మనం న్యూస్:** తప్పనిసరి సభ్యత్వ బకాయిలలో 20 శాతం పెంపు ఆమోదం తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థకు సంబంధించి పారదర్శకత, జవాబుదారీతనం, నిధుల కేటాయింపుతో ముఖ్యమైన సమస్యలను పేర్కొంటూ, సంస్థ ఈ ఆర్థిక ప్రోత్సాహానికి నిజంగా అర్హత కలిగి ఉందా అని ప్రశ్నించడంలో కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ విమర్శకులతో చేరింది. ఈ అంశంపై కన్స్యూమర్ ఛాయిస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ ఫ్రెడ్ రోడర్ మాట్లాడుతూ, 'ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రమైన పారదర్శకత సంస్కరణలకు కట్టుబడి, సీనియర్ పరిహార ప్యాకేజీలను తగ్గించి, రోగి సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే ప్రోగ్రామ్ నిధులకు తనను తాను అంకితం చేసుకునే వరకు జాతీయ ప్రభుత్వాలు అంచనా వేసిన విరాళాలకు మరింత పెరుగుదలను తిరస్కరించాలి. జి20 నాయకుడిగా, ప్రపంచ ఆరోగ్య దౌత్యంలో ప్రధాన పాత్ర పోషించే భారతదేశం, మరిన్ని పన్ను చెల్లింపుదారుల నిధులను చెల్లించే ముందు జవాబుదారీతనం కోరాలి. పొగాకు నియంత్రణను ఆధునీకరించడం, రైతు పరివర్తనలను ప్రారంభించడం, ప్రజారోగ్యం, ఆదాయం రెండింటికీ హాని కలిగించే అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కోవడానికి ట్రేసబిలిటీని అమలు చేయడం వంటి స్థానిక సవాళ్లకు ఫలితాల ఆధారిత మద్దతుపై భవిష్యత్తులో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిధులను వినియోగించేలా షరతు పెట్టాలి' అని అన్నారు.

మనం

శనివారం 07- 06 - 2025

# నెల్లూరులో పిఎంజె జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం..

ఆంధ్రప్రదేశ్‌లోని పిఎంజె షోరూమ్‌ల వరుసలో కొత్త అవుట్‌లెట్‌ను పిఎంజె చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు...

భారత్ , పిఎంజె వేదికల్లో పిఎంజె ఆధ్వర్యంలో కొనసాగుతున్న 400 స్టోర్లలో ఈ స్టోర్ అదనం..



**అమరావతి, జూన్ 6 మనం న్యూస్ :** దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెల్లరీ బ్రాండ్ అయినటువంటి పిఎంజె జ్యువెల్స్ ఆధ్వర్యంలో నెల్లూరులో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ అవుట్‌లెట్‌ను పిఎంజె చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో పియంజె జ్యువెల్స్ ఆంధ్రా బిజినెస్ హెడ్ హైదర్ అలీ, పియంజె జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ అరవింద్ కుమార్, పియంజె జ్యువెల్స్ నెల్లూరు స్టోర్ హెడ్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ ఎలైట్ షోరూమ్ విశ్వసనీయ పియంజె కస్టమర్లతో నిండిపోయి, ఈ ప్రారంభోత్సవానికి ఉత్సాహాన్ని జోడించారు.

నెల్లూరు, చుట్టుపక్కల ఉన్న కస్టమర్ల విభిన్న అభిరుచులకు అనుగుణంగా స్టోర్‌ను అద్భుతంగా రూపొందించారు... ముఖ్యంగా వజ్రాలు, బంగారం విలువైన మణిరత్నాలతో విస్తృత శ్రేణి డిజైన్‌లను అందిస్తుంది. పియంజె అత్యుత్తమమైన, ఇంతకు ముందు చూడని డిజైనర్ ఆభరణాలు, హ్యాండ్ మేడ్ క్రియేషన్‌లు, వివాహ ఆభరణాలతో పాటు అన్ని సందర్భాలకు, వేడుకలకు అనువైన తేలికైన వస్తువులు ఈ సేకరణలో ప్రదర్శించబడతాయి. ఈ వేదికగా తాజా, అత్యుత్తమమైన, ఇంతకు ముందు ఎప్పుడూ చూడని డిజైనర్ డైమండ్ బ్రైడల్ ఆభరణాల అద్భుతమైన శ్రేణిని అందిస్తామని స్టోర్ హామీ ఇస్తుంది. బ్రాండ్ అంబాసిడర్ – నటుడు సూపర్ స్టార్ మహేష్ బాబుతో కూడిన లిమిటెడ్ ఎడిషన్... పియంజె సూపర్‌స్టార్ బ్రాస్లెట్ కూడా నెల్లూరులో కొత్తగా ప్రారంభించబడిన పియంజె జ్యువెల్స్ అవుట్‌లెట్‌లో అందుబాటులో ఉండటం విశేషం. ఈ లిమిటెడ్ ఎడిషన్ బ్రాస్లెట్ పురుషులు, మహిళలు ఇద్దరికీ సృజనాత్మకంగా రూపొందించబడింది., ఇది ప్రతి ఒక్కరిలో సూపర్‌స్టార్‌ను ప్రతిబింబిస్తుంది. కాలాతీత డిజైన్, సున్నితమైన హస్తకళతో రూపొందించబడిన సొగసైన పియంజె జ్యువెల్స్ సూపర్‌స్టార్ బ్రాస్లెట్ వారసత్వానికి చిహ్నం. ఇది మహేష్ బాబు యొక్క శాశ్వత సూపర్‌స్టార్ ప్రయాణాన్ని ప్రతిబింబించే బలం, శైలి, స్థితిస్థాపకత యొక్క ధైర్యమైన ప్రకటన. బ్రాస్లెట్ ప్రతి అంగుళంలో చక్కదనం మరియు వారసత్వం యొక్క కలయిక కనిపిస్తుంది. స్విస్ నుండి సేకరించిన రబ్బరు, స్విట్జర్లాండ్ నుండి వచ్చిన అత్యుత్తమమైన హ్యాండ్ మేడ్ రబ్బరు, విరిగిపోకుండా సాగేలా రూపొందించబడిన అత్యంత సాగదీయగల సరికొత్త పదార్థంతో, ఈ ప్రత్యేకమైన బ్రాస్‌లెట్ ఆకర్షణీయంగా మన్నికను కలిగి ఉంటుంది. ఇది సంవత్సరాల తరబడి ధరించిన తర్వాత కూడా దాని అందాన్ని కోల్పోదు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తన ఆలోచనలను పంచుకుంటూ..., "నెల్లూరులో పియంజె జ్యువెల్స్ విస్తరణను చూడటం ఆనందంగా ఉంది. నాణ్యత మరియు చేతిపనుల పట్ల వారి నిబద్ధత ప్రశంసనీయం, అంతేకాకుండా ఈ కొత్త స్టోర్ నెల్లూరు మరియు చుట్టుపక్కల ప్రజలకు అద్భుతమైన ఆభరణాల షాపింగ్ అనుభవాన్ని మరింత పెంచుతుందని నేను నమ్ముతున్నాన"ని తెలిపారు. పియంజె జ్యువెల్స్ ఆంధ్రా బిజినెస్ హెడ్ హైదర్ అలీ, పియంజె జ్యువెల్స్ క్లస్టర్ మేనేజర్ అరవింద్ కుమార్ మరియు నెల్లూరు స్టోర్ హెడ్ ప్రభాకర్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..., "పియంజె జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన, ప్రతి ఒక్కరికి వ్యక్తిగతీకరించిన ఆతిథ్యాన్ని అనుభవించడానికి అందరినీ స్వాగతిస్తున్నాము. నెల్లూరులోని మా కొత్త స్టోర్ పియంజె జ్యువెల్స్ సంవత్సరాలుగా నిర్మించిన వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. భారత్ , పియంజె వేదికల్లో పియంజె ఆధ్వర్యంలో కొనసాగుతున్న 400 స్టోర్లలో ఈ స్టోర్ అదనం.. అంతేకాకుండా బ్రాండ్ విస్తరణ ప్రణాళికలలో భాగం. పియంజె జ్యువెల్స్‌లోని డిజైన్లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన నైపుణ్యం, నైపుణ్యాలను ప్రతిబింబిస్తాయి. ఈ శుభ సందర్భంగా స్టోర్‌ను తమ ఆదరణతో ఆశీర్వదించిన పియంజె విశ్వసనీయ కస్టమర్లు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రదర్శించబడిన కొత్త డిజైన్‌లను సందర్శించడం, ఈ ఆభరణాల సోయగాలను ఆస్వాదిస్తూ సంతోషించారు.



# శారీరక వ్యాయామం తప్పనిసరిగా చేయాలి



**యు.కొత్తపల్లి జూన్ 6 మనం న్యూస్ :** శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు బాలికలకు తప్పనిసరిగా ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగ కౌన్సిలర్ బి దుర్గారాణి తెలిపారు.మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని కె విజయకుమారి గారి ఆదేశాల మేరకు పిఠాపురం ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ ఎస్ కె దుర్గా దేవి ఆధ్వర్యంలో జిల్లా బాలాల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి శుక్రవారం ఇసుకపల్లి, నాగులపల్లి గ్రామలలో కిషోరీ వికాసము సమ్మర్ క్యాంపెయిన్ 11వ షెడ్యూల్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం కౌమార బాలికల శారీరక వ్యాయామం, క్రీడలు ఆటల ప్రాముఖ్యత గురించి తెలిపారు.శారీరక వ్యాయామం అంటే ఏమిటి?శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యత.జీవితంలో క్రీడలు ఆటల పాత్ర సవాళ్లు, అపోహలు. రోజువారి శారీరక శ్రమ కోసం చిట్కాలు.వ్యాయామం శరీరానికి మాత్రమే కాదు మనసుకు కూడా అవసరం అని తెలిపారు. క్రీడలు ఆత్మవిశ్వాసం, నాయకత్వం స్నేహాలను పెంపొందించడంలో సహాయపడతాయి అని అబ్బాయి, అమ్మాయి అనే తేడ లేకుండా ప్రతి బిడ్డకు ఆడుకునే హక్కు ఉంది.రోజుకి కనీసం 30 నిమిషాలు శారీరక శ్రమ మీ జీవితాన్ని మార్చగలదు.అని తెలుపుతూ బాలబాలికలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి కిషోరీ వికాసం కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ,కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలాగ డెవలప్ చేయాలి అనే అంశాల పైన అలాగే బాలల హక్కులు చట్టాలు కౌమర బాలబాలికలసమస్యలు ,ఆరోగ్యవంతమైన నేను ,నా పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, పిల్లల సంరక్షణలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ,బాల్యవివాహ నిర్మూలన చట్టాల గురించి అలాగే కౌమారంలో వచ్చే మార్పులు మస్యల గురించి 18 సంవత్సరములు నిండకుండ వివాహం చేస్తే సంభవించే అనర్థాలు గురించి అంతేకాకుండా పిల్లల్లో ఉన్న స్కిల్స్ కూడా డెవలప్ చేయడం వాళ్ళని ఎడ్యుకేట్ చేయడం అనే అంశాల మీద పిల్లలకు ఈ తరగతులలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి వివో యానిమేటర్ పార్వతీ అంగన్వాడీ కార్యకర్తలు రామామణి, అనంతలక్ష్మి, చిట్టి పాప ,తలుపులమ్మ నాగులపల్లి అంగన్వాడీ కార్యకర్తలు డి.పద్మావతి, రాజేశ్వరి, సుబ్బలక్ష్మి, ఐ.సుబ్బలక్ష్మి, విజేత, బి వి టి సుబ్బలక్ష్మి , ప్రభావతి, చింతామణి .కిషోరి బాలికలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం వహించడం జరిగిందని తెలిపారు

# ఆశాజ్యోతి హోమ్ లో హెచ్ సి ఏల్ ఎక్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల రమణ జన్మదిన వేడుకలు

## సేవా సంకల్పానికి నిదర్శనం 10 లక్షలు విరాళం





**హనుమాన్ జంక్షన్, జూన్ 6: మనం న్యూస్** : ప్రపంచ ఐటీ రంగంలో పేరుపొందిన సంస్థ హెచ్‌సియల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న సముద్రాల వెంకట రమణ తన జన్మదినాన్ని ఈసారి అందరి హృదయాలను స్పృశించేలా, మానవతా మూల్యాలతో నిండి ఉన్న ప్రత్యేక సందర్భంగా మార్చారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ గారి సూచనలతో ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చి, హనుమాన్ జంక్షన్ లోని "ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ" లోని అనాథ పిల్లలు, ప్రత్యేక శారీరక, మానసిక అవసరాలున్న పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. పిల్లల అమాయకపు నవ్వులు, అంతకుమించిన నిష్కల్మష ఆనంద కేరింతల మధ్య సాగిన ఈ వేడుకలు అందరి హృదయాలనూ హత్తుకున్నాయి.

**నూతన వస్త్రాలు కేక్ కట్ ప్రేమతో పంచుకున్న ఆనందం**

ఈ సందర్భంగా హోమ్ లోని ప్రతి చిన్నారికి నూతన వస్త్రాలను బహుకరించి, పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఆడంబరాలు లేకుండా, పూర్తిగా మానవతా హృదయంతో నిండిన ఈ వేడుకలు రమణ మహత్తర వ్యక్తిత్వాన్ని, సమాజపట్ల ఉన్న ప్రేమను, బాధ్యతను ప్రతిబింబించాయి.

**రూ. 10 లక్షల విరాళం – సేవా సంకల్పానికి నిదర్శనం**

హోమ్ నిర్వాహకుల సేవా తపనను అభినందిస్తూ రూ. 10 లక్షల విరాళాన్ని అందజేశారు రమణ . భవిష్యత్‌లో కూడా నా సహకారం నిరంతరంగా ఉంటుందంటూ సేవాపథానికై తన అంకితభావాన్ని తెలియజేశారు. ఆశాజ్యోతి సెక్రటరీ మాధవీలత మాట్లాడుతూ, ఇంత పెద్ద స్థాయిలో ఉన్న మహనీయుడు మా హోమ్‌కు రావడం, మానవతా దృక్పథం, అత్యున్నత మానవతా విలువలతో అమాయక, అభాగ్య చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం మాకు అపూర్వ గౌరవం" అని తెలిపారు.

**మెడికల్ క్యాంప్ ప్రారంభం సేవా విస్తరణకు శ్రీకారం:**

ఈ సందర్భంగా ఏలూరు ఆశ్రం మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించిన రమణ , ఇలాంటి పిల్లలకు తరచూ ఆరోగ్యపరిశీలనలు జరగాలి అంటూ మెడికల్ టీమ్ సేవలను అభినందించారు. వెంట తన కుమార్తె భాను రేఖ, మనుమరాళ్ళతో కలిసి రమణ హోమ్ లోని పిల్లలకు భోజనాలు వడ్డిస్తూ, వారిలోనూ సేవా తత్వాన్ని నాటే ప్రయత్నం చేశారు. అనంతరం గోశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అతిథుల సందర్శన అభినందనల వెల్లువ:**

ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ రమణ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. సముద్రాల వెంకట రమణ కుటుంబసభ్యులకు చెందిన శ్రీకర హాస్పిటల్స్ కూడా ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆదర్శనీయమన్నారు. ఆయన సూచనల మేరకే రమణ ఈ హోమ్‌ను సందర్శించడం విశేషం. అతిథి వెంకట రమణని పుట్టగుంట సతీష్, ఆశాజ్యోతి యాజమాన్యం జన్మదిన శుభాకాంక్షలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ కామినేని అచ్యుత్ బాబు, నందిగం స్వామి, మరీదు వెంకట స్వామి పాల్గొన్నారు.

- నత్తనడక నడుస్తున్న సీపీ విభాగం
- నిబంధనలు హుష్ కాకి..కొన్ని నోటీసులతో సరి

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవి..!

**రాజమహేంద్రవరం, జూన్ 06, మనం న్యూస్ :** కాదేది ఆక్రమణలకు అనర్హం అన్నట్టు ఉంది పరిస్థితి. రోడ్లు, కాలువలు, ఇరిగేషన్ స్థలాలు, దేవాదాయ శాఖ, ఏపీఐఐసీ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా తూతూ మంత్రంగా నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఒక పైపు జిల్లా కలెక్టర్.. మరో వైపు నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై చర్యలు చేపట్టాలంటూ ఆదేశాలు జారీచేసినా పంచా యతీ రాజ్ అధికారులు తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంతో అక్రమ నిర్మాణదారు లకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఇదే పరిస్థితి నెల కొంది. రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో రెసిడెన్షియల్ నిర్మాణాలకు ప్లాన్ తీసుకొని కమర్షియల్ భవన నిర్మాణాలు చేపడుతున్నా అధికారుల మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం తో ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపా యలు గండిపడుతుంది. ఈ తతంగంలో అధికారులు, కొంత మంది స్థానిక నాయకుల జేబులు నిండుతున్నాయని ఆరోపణలు విని పిస్తున్నాయి.

కొన్నిచోట్ల అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేసేందుకు నగరపాలక సంస్థ సిటీ ప్లానింగ్ విభాగం మీనమేషాలు లెక్కిస్తుంది.

అక్రమ నిర్మాణాల బాగోతాలు

ఇటీవల కాలంలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ లో ఎక్కువగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. సెట్ బ్యాక్ లేకుండానే జరుగుతున్న నిర్మాణాలతో పాటు పలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణ దారుల నుండి అధిక మొత్తంలో వసూలు చేసిన టౌన్ ప్లానింగ్ విభాగం నిర్మాణాలపై నోటీసులు జారీ చేయాలంటే నత్తనడక నడుస్తున్నారు. అక్రమ నిర్మాణదారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో సిటీ ప్లానింగ్ విభాగం అభాసుపాలవుతుంది.

**రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణాలు...**

ఇళ్ల నిర్మాణాలకే అనుమతులు తీసుకుని, ఒకటి లేదా రెండు షటర్లతో పాటు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇరుకిరుకు సందుల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సిటీ ప్లానింగ్ విభాగం మాత్రం వాటికి అడ్డుకట్టవేసేందుకు చర్యలు చూపకపోడం పట్ల పలువురు నుండి ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**కమిషనర్ ఆశయానికి తూట్లు..**

నగరంలో ఎటువంటి అనధికార నిర్మాణాలు చేపట్టకూడదన్న కమిషనర్ ఆశయానికి నగరపాలక సిటీ ప్లానింగ్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు.




# హుకుంపేట పంచాయతీలో అధికారుల ఆకస్మిక తనిఖీలు

- 2019-24 ఆడిట్ పై ఆరా..!

-తనిఖీల్లో డిస్టిక్ ఎడిట్ ఆఫీసర్, డిఎల్పిఓ, ఇన్చార్జి ఎమ్మార్వో



**రాజమహేంద్రవరం రూరల్, జూన్ 6, మనం న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట పంచాయతీలో 2019-24 సంవత్సరాల సంబంధించి ఆడిట్ ఫైల్స్ ను జిల్లా ఆడిటింగ్ ఆఫీసర్ పద్మజారాణి, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ నాగ లత, ఇన్చార్జి ఎమ్మార్వో శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఆడిటింగ్ ఆఫీసర్ పద్మజారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడిట్ అధికారిని పద్మాజారాణి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ఈ పంచాయతీలో పలు ఆరోపణలు వచ్చాయని దానిలో భాగంగానే తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



**తాళ్లపూడి, జూన్ 6 మనం న్యూస్ :** తాళ్లపూడి మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో తాళ్లపూడి మండల స్పెషల్ ఆఫీసర్ వై.అమ్మాజీ అధ్యక్షతన గృహ నిర్మాణ లబ్ధిదారుల తో అవగాహన సదస్సు జరిగింది. మరియు అర్హత ఉన్న లబ్ధిదారులకు డ్వాక్రా మండల ఏ.పి.ఎం మంగాయమ్మ పలు సూచనలు చేశారు. కాగా తాళ్లపూడి మండలం గృహ నిర్మాణ లబ్ధిదారులు 218 మంది చేపట్టిన పనులు వివిధ దశలలో ఉన్నాయి. వీరికి డ్వాక్రా రుణాలు ఇప్పించి గృహ నిర్మాణాలు వేగవంతం చేయడం కొరకు ఈ సమావేశం లో చర్చించారు. ఈ సమావేశం లో తాళ్లపూడి ఎంపీడీఓ టి.బి.వి.రమణ, హౌసింగ్ ఏ.ఈ శ్రీనివాసు, పలువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ డ్వాక్రా యానిమేటర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా శివుని కల్యాణం



**తాళ్లపూడి, జూన్ 6 మనం న్యూస్ :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవము శుక్రవారం ఘనంగా జరిగింది. పూర్వపు గ్రామ వాస్తవ్యులు ప్రస్తుతం తాడేపల్లిగూడెం వాస్తవ్యులు కామేశ్వరరావు దంపతులు కళ్యాణం పీటల పై కూర్చున్నారు. గ్రామస్థులు భక్తులు కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. చిలకమర్తి సాయికుమార్ శర్మ, కౌతవరపు విశ్వనాథ శర్మ అర్చకులు మంచిలి కుమారస్వామి, కోట దత్త శర్మ, కాలకూరి ధనుంజయ శర్మ లు కల్యాణ ఉత్సవాన్ని నిర్వహించారు.ద

# ముగిసిన గ్రంధాలయ వేసవి శిక్షణ తరగతులు



**యు. కొత్తపల్లి జూన్ 6 మనం న్యూస్ :** ఉప్పాడ, కొత్తపల్లి సంయుక్తంగా నిర్వహించిన గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం తో ఘనంగా ముగిసాయి పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల ఆదేశాలతో నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులలో విద్యార్థినీ విద్యార్థులకు క్రాఫ్ట్, గణిత శాస్త్రం, డ్రాయింగ్, జనరల్ నాలెడ్జి తదితర అంశాలపై తరగతులు నిర్వహించినట్లు గ్రంథాలయ ఉపాధ్యాయులు టి నళిని, టీ జయకృష్ణ తెలిపారు శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించినందుకు విద్యార్థినీ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జాను చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రం, మెమొంటోను అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ బి శ్రీదేవి, డి ఆనంద్ కుమార్ లను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు



**తాళ్లపూడి, జూన్ 6 మనం న్యూస్ :** తాళ్లపూడి శాఖ గ్రంథాలయం నందు 2025 వేసవి విజ్ఞాన శిబిరము ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఎస్.బాలాజీ , మరియు శ్రీ విజేత హై స్కూల్ డైరెక్టర్ డా.జి ప్రమోద్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో కథల చెప్పించడం, చదివించడం, జరిగింది. అనంతరం గ్రంథాలయ అధికారి నరేష్ అధ్యక్షులను వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమ నిర్వహన కు సహకరించిన వారికి ధన్యవాదములు తెలిపారు. గ్రంథాలయం వాటి ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎప్పటి వరకు జరిగినటువంటి ప్రతిరోజు నిర్వహించే తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు క్రీడలు ఆటలు ఆడించి, గెలుపొందిన విద్యార్థులను బహుమతులు అంధ చేశారు. ఈ పుస్తకం మన దైనందుకు జీవితంలో మన జీవితకాలం ఎంతో సహాయంగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి ఈ యొక్క గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని ఆదివారం జరిగే చదవడం నాకు ఇష్టం అనే కార్యక్రమంలో విద్యార్థులందరూ గ్రంథాలయానికి వచ్చి విద్యాసంబర్థన మరియు పుస్తకం పై ఆసక్తి కలిగేలా తప్పకుండా రావాలని తెలియజేశారు.

# జీవనోపాధిని కూలీలు మెరుగుపరచుకోవాలి



**యు.కొత్తపల్లి జూన్ 6 మనం న్యూస్ :** ఉపాధి కూలీలు వంద రోజులు పని పూర్తి చేసుకొని వారి జీవనోపాధిని మెరుగు పరుచుకోవాలని అలాగే ఉపాధి హామీ పనులను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ డైరెక్టర్ జి శ్రీకాంత్ అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు శుక్రవారం శ్రీరాంపురం గ్రామంలో సామాజిక తనిఖీ బృందం ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ ద్వారా గ్రామస్థాయిలో ఉపాధి వేతన దారులకు ఉపాధి హామీ పథకం యొక్క హక్కుల, సౌకర్యాల గురించి రాజీ లేని అంశాలపై వివరించారు ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కలిపేందుకు ఉపాధి కూలీలు, గ్రామ పెద్దలతో ర్యాలీ నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అవగాహన కల్పించారు అనంతరం మాట్లాడుతూ ఉపాధి పనులు 100 రోజులు పూర్తి చేసుకొని వారి జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని సూచించారు సామాజిక, వనరుల పటం ద్వారా ఏ పనులు నిర్వహించారు మిగిలిన పనులు ఏమున్నాయి దానిపై వివరించారు పూడిక తీత పనులను సామాజిక బృందం, పెద్దలు పనులు చేపట్టించి 307 రూ వేతనం వచ్చే విధంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ డైరెక్టర్ జి శ్రీకాంత్, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ గౌరీ శంకర్, సత్యనారాయణ, కోనయ్య, ఎస్ఆర్పీలు సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## నూతన పల్లకిలో నృసింహుని గ్రామోత్సవం



**పాలకొల్లు, జూన్ 6,మనం ప్రతి నిధి :** యలమంచిలి మండలం కొంతేరు శ్రీకుంతీ లక్ష్మీ నరసింహస్వామికి శుక్రవారం దాతలు రూ.60 వేలు విలువైన పల్లకీ బహుకరించారు. గ్రామానికి చెందిన నిమ్మకాయల రామారావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు నిమ్మకాయల వెంకట దుర్గా ప్రసాద్, నాగ మల్లేశ్వరరావు మనుమడలు రామస్వామి, నాగార్జున కలసి బస్తర్ టేకుతో ఈ పల్లకీ తయారు చేయించారు. పల్లకీకి ఆలయ అర్చకులు పూలపల్లి వేణునాథ్ ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలకు కార్యనిర్వహణాధికారి మామిడిశెట్టి వీర వెంకట శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టంట్ మల్లుల రవికుమార్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డాల సత్యనారాయణ, మంచెం పుల్లారావు, అందే వీర రాఘవులు, వర్ధినీడి మణికంఠ, తోలేటి భీమేశ్వరరావు, మంచెం సుబ్బారావు, మంచెం సత్యనారాయణ, బేరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉదయాన్నే మనసును రిఫ్రెష్ గా ఉంచుకోవడానికి ఉత్తమ మార్గాలు..



ఉదయం సమయం మన రోజు ప్రారంభాన్ని నిర్ణయిస్తుంది. ఉదయం మన మనస్సు తాజాగా, చురుకుగా ఉంటే, రోజంతా హ్యాపీగా గడిచిపోతుంది. కానీ నేటి బిజీ జీవితంలో, ఒత్తిడి, నిద్ర లేకపోవడం, అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, మన మనస్సు ఉదయం అలసిపోయి నీరసంగా అనిపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, మనస్సును తాజాగా ఉంచడానికి కొన్ని సులభమైన చిట్కాలను అనుసరించవచ్చు. ఉదయాన్నే మైండ్ ను రిఫ్రెష్ చేయడానికి నిద్రలేచిన తర్వాత నీరు తాగండి. ఉదయం నడక లేదా వ్యాయామం చేయండి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోండి. ధ్యానం, సానుకూల ఆలోచనతో మీ రోజును ప్రారంభించండి. ఈ అలవాట్లు అలసటను దూరంగా ఉంచుతాయి. అంతేకాదు మీరు రోజంతా ఉత్సాహంగా ఉండడానికి వీలుకలుగుతుంది. ఉదయాన్నే మీ మనసును రిఫ్రెష్ చేయడానికి ఈ సులభమైన మార్గాలు రోజంతా ఉత్సాహంగా ఉండటానికి సహాయపడతాయి. మనస్సును ఆరోగ్యంగా ఉంచడానికి ఉదయాన్నే ఆరోగ్యకరమైన దినచర్య అవసరం. ఆరోగ్యకరమైన దినచర్య మనస్సును తాజాగా ఉంచుతుంది.

## పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన మధుసూదన్ కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా రూ.50 లక్షల ఆర్థిక సాయం

- కావలిలో మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి స్వయంగా చెక్కు అందజేసిన మంత్రి కందుల దుర్గేష్
- మధుసూదన్ కూతురుకి, కొడుకుకి చెరో రూ.22.50 లక్షలు, తల్లిదండ్రులకు రూ. 5 లక్షలు అందజేత
- మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ..జనసేనాని పవన్ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వెల్లడి
- మధుసూదన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన మంత్రి దుర్గేష్



**కావాలి జూన్ 6 మనం న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు: మే నెలలో జమ్ముకశ్మీర్ లో విహారయాత్రకు వెళ్లి పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ మధుసూదన్ రావు కుటుంబాన్ని పరామర్శించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు వ్యక్తిగతంగా రూ.50 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ లు కలిసి మధుసూదన్ కుటుంబీకులను కలిశారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మధుసూదన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా 8వ తరగతి చదువుతున్న మధుసూదన్ కొడుకుకి రూ.22.50 లక్షలు, ఇంటర్మీడియట్ చదువుతున్న కూతురుకి రూ.22.50 లక్షలు, ఆయన తల్లిదండ్రులకు రూ. 5 లక్షలు ఆర్థికసాయం ప్రకటించగా తాము నేరుగా అందజేయడం జరిగిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాడు ఈ ఘటన తెలిసిన వెంటనే డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ చలించిపోయారని తెలిపారు. ఈ క్రమంలో మధుసూదన్ కుటుంబాన్ని ఆదుకోవాలని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయించిన నేపథ్యంలో తాము కావలికి వచ్చి స్వయంగా కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. నరనరాల్లో దేశభక్తి నిండిన వ్యక్తి, నిజమైన మానవతావాది పవన్ కళ్యాణ్ అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే సాయం చేసేందుకు వెనకాడని మనస్తత్వం తమ అధినేత పవన్ కళ్యాణ్ ది అన్నారు. ఇప్పటికే ఇబ్బందిపడుతున్న రైతులకు, ఆత్మహత్య చేసుకున్న రైతులకు లక్ష రూపాయల చొప్పున సాయం చేసిన తమ నాయకుడు పవన్ కళ్యాణ్, ఇప్పుడు ఉగ్రవాదుల దాడిలో అన్యాయంగా బలైన మధుసూదన్ కుటుంబాన్ని నిలబెట్టాలని నిర్ణయించి వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. తండ్రి లేడు, ఇంటికి పెద్ద దిక్కు లేడన్న బాధ చిన్నారులకు కలగకుండా ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. చిన్న కార్యకర్త మొదలుకొని రాష్ట్రస్థాయి నాయకుల వరకు సైతం ఏ సహకారం కావాలన్నా పార్టీ తరపున అండదండలుగా నిలబడతామన్న ధైర్యాన్ని మంత్రి దుర్గేష్ కల్పించారు.



# మెంతి ఆకులతో ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా....
# తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!



మెంతులను మనం వంట ఇంటి పోపు దినుసులుగా ఉపయోగిస్తున్నాం. మెంతుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం మెంతులకు ఎంతో ప్రాధాన్యతను ఇచ్చారు. మెంతులు కేవలం రుచి కోసమే కాక ఔషధంగా కూడా పనిచేస్తాయి. మెంతులను నీటిలో నానబెట్టి తినవచ్చు. లేదా మెంతులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. అలాగే మెంతి గింజల పేస్ట్‌ను తలకు లేదా ముఖానికి ఉపయోగిస్తారు. ఇక కేవలం మెంతులు మాత్రమే కాదు, మెంతి ఆకులు కూడా మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఇవి కూడా అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. మెంతి ఆకులను కొందరు కూరల్లో వేస్తుంటారు. దీంతో కూరలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే మెంతి ఆకులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. ఈ ఆకులతో కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

మెంతి ఆకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేందుకు దోహదం చేస్తుంది. తీవ్రమైన మలబద్దకం ఉన్నా సరే రోజూ మెంతి ఆకులను ఉడకబెట్టి తింటుంటే తగ్గిపోతుంది. మెంతి ఆకులను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మెంతి ఆకుల్లో ఉండే ఫైబర్ మన జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, అజీర్తి, ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ వంటి సమస్యలను మెంతి ఆకులు తగ్గిస్తాయి. ఈ ఆకులను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మెంతి ఆకుల జ్యూస్‌ను ఉదయం తాగుతుంటే కొవ్వును కరిగించుకోవచ్చు. దీంతో బరువు కూడా తగ్గుతారు.

షుగర్ వ్యాధికి..

మెంతులను తినడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుందన్న సంగతి తెలిసిందే. అయితే మెంతులు చాలా చేదుగా ఉంటాయి. కనుక వీటిని అందరూ తినలేరు. అలాంటి వారు మెంతి ఆకులను తినవచ్చు. ఇవి కూడా చేదుగానే ఉంటాయి. కానీ మెంతులతో పోలిస్తే వాటి ఆకులు కాస్త తక్కువ చేదుగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులను తినవచ్చు. వీటిని రసం తీసి తాగవచ్చు. లేదా కూరగా అయినా వండుకుని తరచూ తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి మెంతి ఆకులు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకులను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. మెంతి ఆకులు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

గుండె ఆరోగ్యానికి..

మెంతి ఆకుల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు తరచూ మెంతి ఆకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో ఫ్రీ ర్యాడికల్స్ వల్ల జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. మెంతి ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని సైతం మెరుగు పరుస్తాయి. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, జ్వరం నుంచి బయట పడవచ్చు. ఇలా మెంతి ఆకులను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో రోజూ ఉడకబెట్టి తినాలి. లేదా రసం అయినా తాగవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

## నానబెట్టిన వాల్‌నట్స్ తో అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలు..?



వాల్‌నట్స్‌లో ఉండే పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, వాటిని రాత్రిపూట నానబెట్టి తింటే, దాని ప్రయోజనాలు రెట్టింపు అవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. మెదడు ఆకారంలో కనిపించే డ్రై ఫ్రూట్ అయిన వాల్‌నట్స్ ) ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా మెదడు పనితీరుకు దీనిని అద్భుతమైన ఆహారంగా పరిగణిస్తారు. తరచుగా ఇంటి పెద్దలు జ్ఞాపకశక్తి పెరుగుతుందని వాల్‌నట్స్ తినమని సలహా ఇస్తుంటారు. అయితే, ఈ వాల్‌నట్స్‌ను రాత్రిపూట నీటిలో నానబెట్టి తింటే దాని పోషక విలువలు మరింత పెరుగుతాయని, శరీరం వాటిని సులభంగా జీర్ణం చేసుకోగలదని మీకు తెలుసా? నానబెట్టిన వాల్‌నట్స్ తినడం ద్వారా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి, ముఖ్యంగా వీటిని తమ దైనందిన ఆహారంలో ఎవరు చేర్చుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

వాల్‌నట్స్‌ను "మెదడు ఆహారం" అని పిలుస్తారు. దీనికి కారణం వాటిలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్-ఇ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటమే. ఈ మూలకాలన్నీ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి, జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. కాబట్టి, విద్యార్థులు, నిపుణులు లేదా మెదడుకు ఎక్కువ పని చెప్పేవారికి నానబెట్టిన వాల్‌నట్స్ చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది మనస్సును మరింత చురుకుగా ఉంచుతుంది.

గుండె జబ్బుల ప్రమాదం ఉన్నవారు..

గుండె జబ్బులతో బాధపడేవారికి లేదా ఈ వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉన్నవారికి, నానబెట్టిన వాల్‌నట్స్ తినడం ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మరియు ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే, వాల్‌నట్స్‌లో ఉండే మెగ్నీషియం మరియు పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో తోడ్పడతాయి.

బలహీనమైన ఎముకలు ఉన్నవారు..

వాల్‌నట్స్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి, బలహీనమైన ఎముకలు ఉన్నవారు లేదా ఆస్టియోపోరోసిస్ ప్రమాదం ఉన్నవారు నానబెట్టిన వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల సాంద్రత పెరుగుతుంది.

జీర్ణ సమస్యలతో పోరాడుతున్న వ్యక్తులు..

వాల్‌నట్స్‌లో సహజంగా టానిన్ అనే పదార్థం ఉంటుంది, ఇది కొంతమందికి పోషకాలు సరిగా గ్రహించకుండా లేదా జీర్ణ సమస్యలను కలిగించవచ్చు. అందుకే వాల్‌నట్స్‌ను రాత్రిపూట నానబెట్టి తినడం వల్ల టానిన్ శాతం తగ్గుతుంది. దీనివల్ల జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారికి కూడా వాల్‌నట్స్‌లోని పోషకాలు సులభంగా అందుతాయి. వాల్‌నట్స్‌లో ఉండే ఫైబర్ కూడా జీర్ణక్రియకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

నానబెట్టిన వాల్‌నట్స్‌ను ఎలా తినాలి..?

నానబెట్టిన వాల్‌నట్స్‌ను తినడం చాలా సులువు. రాత్రి ఒక కప్పు నీటిలో 4 నుంచి 5 వాల్‌నట్స్‌ను నానబెట్టండి. ఉదయం వాటిని తొక్క తీసిన తర్వాత (లేదా తొక్కతో సహా) తినండి. మీకు కావాలంటే, వీటితో పాటు పాలు కూడా తాగవచ్చు.